# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

## ములుగు
## జయశంకర్ భూపాలపల్లి

శుక్రవారం 10 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 10, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు PAGES : 12





12లో

ఆర్వోకు నామినేషన్ పత్రాలను అందజేస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి, చిత్రంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ సిరికొండ, ఎన్నికల ఇన్‌చార్జ్ సారయ్య, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

# తెలంగాణపై కాంగ్రెస్ కపట ప్రేమ



ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్, పక్కన ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సిరికొండ, ఎన్నికల ఇన్‌చార్జ్ సారయ్య

**ఆ పార్టీ రాష్ట్ర పార్టీనా.. జాతీయ పార్టీనా ?**

**ఇక్కడి ఆరు హామీలు దేశానికి వర్తించవా?**

**రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**



గండ్ర నామినేషన్ సందర్భంగా భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

- సీఎం కేసీఆర్ సహకారంతో మారిన భూపాలపల్లి రూపురేఖలు
- ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి
- ఇరువురు నా రెండు కళ్లు : ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- భూపాలపల్లి అభ్యర్థిగా గండ్ర నామినేషన్
- భారీగా తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు

ఆచరణకు నోచుకోని హామీలు ఇస్తూ కాంగ్రెస్ ప్రజలపై కపట ప్రేమ కనబరుస్తున్నదని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి నామినేషన్ వేయగా మంత్రి సత్యవతి, మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ , నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్య, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరయ్యారు. అనంతరం జయశంకర్ చౌక్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి మాట్లాడారు. ఆరు హామీలతో కాంగ్రెస్ తెలంగాణలో ప్రచారం నిర్వహిస్తున్నదని, ఇక్కడ ఒకలా.. ఇతర రాష్ట్రాల్లో మరోలా హామీలున్నాయని, అసలు ఆపార్టీ జాతీయ పార్టీనా.. రాష్ట్ర పార్టీనా చెప్పాలన్నారు. ఎమ్మెల్యే, రాష్ట్ర తొలి స్పీకర్‌గా సిరికొండ సీఎం కేసీఆర్ సహకారంతో భూపాలపల్లిని అభివృద్ధి పథంలో నడిపించగా అనంతరం ఎమ్మెల్యే గండ్ర రూపురేఖలు మార్చారన్నారు. ఆయనను మళ్లీ ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. సిరికొండ మాట్లాడుతూ కేసీఆర్ వాక్కు నాకు వేద వాక్కు అని, రమణారెడ్డిని గెలిపించి సీఎంకు కానుకగా ఇద్దామన్నారు. *- జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ)*

# రేవంత్‌రెడ్డి ఓ బ్రోకర్.. జోకర్..

**బ్లాక్‌మెయిల్ చరిత్ర అతడిది..**

**రేవంత్‌రెడ్డి కాదు.. రేటెంతరెడ్డి..**

**డబ్బులకు సీట్లు అమ్ముకున్న వ్యక్తి**

2

- ఉచిత విద్యుత్‌పై మాట్లాడడం హాస్యాస్పదం.. ప్రజలు ఓటుతో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ఝాన్సీరెడ్డి పెద్ద మోసకారి.. ఆమెకు గుణపాఠం తప్పదు.. బీఆర్ఎస్ నేత ఎర్రంరెడ్డి తిరుపతి రెడ్డి

'ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ పార్టీలో వందల కోట్లకు టికెట్లు అమ్ముకున్న బ్రోకర్.. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేసే రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ప్రజలకు మాయమాటలు చెబుతూ జోకర్‌లా వ్యవహరిస్తున్నడు.. వ్యవసాయానికి మూడు గంటలు కరెంట్ చాలన్న వ్యక్తి ఉచిత విద్యుత్‌పై మాట్లాడడం హాస్యాస్పదం..' అని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం పాలకుర్తిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ భూకబ్జాలకు పాల్పడే రేవంత్‌రెడ్డి తనపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఓటుతో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. *-పాలకుర్తి రూరల్, నవంబర్ 9*



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ సమర్పిస్తున్న తెల్లం వెంకట్రావు, పక్కన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

# వచ్చేది బీఆర్ఎస్సే..

- సంక్షేమ పథకాలే వెంకట్రావును గెలిపిస్తాయి
- ఇతర పార్టీలను ప్రజలు గ్రామాల్లోకి రానివ్వడం లేదు
- తెలంగాణలో కాంగ్రెస్‌కు అధికారం కల
- ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జి తాతా మధు
- భద్రాచలం అభ్యర్థిగా నామినేషన్ వేసిన తెల్లం

12లో